

# చేజారిన స్వర్గం

సుమన్

"రాజా! ప్రేమకు నిర్వచనం చెప్ప గలవా యిప్పుడు?"

"........"

"ఏం? మౌనం వహించావేం? యింతకాలం యెన్నో ఉపన్యాసాలు యిచ్చేవాడివిగా ప్రేమ మీద!"

"అదికాదురాధా!..."

"ఏది కాదు? యింక నాకేమీ చెప్పకు. నీ స్వార్థం నీవు చూచుకున్నావు. అది ఒప్పుకోలేక ఇంకేదో డొంకతిరుగుడుగా చెప్పబోతున్నావు. ప్లీజ్ - నన్నొంటరిగా వదిలేసి వెళ్ళిపో..." దుఃఖాన్ని అతి కష్టంతో నిగ్రహించుకుంది రాధ.

నిశబ్దంగా నిష్క్రమించాడు రాజా!

"రాధా! రాధా!" కృష్ణ పిలుపుతో ఆమె ఉలికి పడి లేచింది. కన్నీటి చారికలు అతని కంటపడ కూడదని వెన్వెంటనే తుడిచేసుకొని చిరుహాసాన్ని మొహాన పులుముకుంది.

"మేట్నీ కెళ్దామన్నాగా? రామకృష్ణ థియేటర్‌లో టు టికెట్స్ బుక్ చేసి వచ్చా! రెడీయేనా?"

"ఇదిగో నిమిషంలో వస్తున్నా!" లేని ఉత్సాహాన్ని తెచ్చుకొని ఆమె లోనికి వెళ్ళింది.

"రాధా, ఎర్రబోర్డరున్న తెల్ల చీర కట్టుకుంటావు కదూ!" వెళ్ళబోతున్న ఆమెతో అన్నాడు కృష్ణ.

క్షణంలో తయారయి యివతలికి వచ్చిందిరాధ.

"రాధా! ఈ చీరలో ఎంత అందంగావున్నావో తెలుసా!" తన్మయత్వంతో ఆమె చేయిని తన చేతుల్లోకి తీసుకోబోయాడు.

"ఉఁహూ...తప్పు"రాధ చిరునవ్వుతో తప్పించు కుంది.

"సారీ! కోపం వచ్చిందా?" కృష్ణ కూడా నవ్వేశాడు.

"పద టైమ్‌అవుంది" తాళం పెట్టేసి యిద్దరూ బైటపడ్డారు.

ఆ మహానగరంలో సందడిగా పోతున్న జన ప్రవాహాన్ని చూస్తూంటే రాధమనస్సుకు హాయిగా వుంది.

బస్‌లో వాళ్ళిద్దరు థియేటరు చేరుకున్నారు. అదేదో యింగ్లిష్ పిక్చరు.

"ఎలా వుంది?" మధ్యలో అడిగాడు కృష్ణ.

"ఓ మోస్తరు ఫర్వాలేదు గాని, కొంత అన్నేచురల్‌గా వుంది కదూ!" రాధ జవాబు.

"అవును! అన్నేచురల్ అయినా అటువంటి సంఘటనలు మన జీవితంలో తారసిల్లుతూనే వుంటాయి కదా! ఫర్ ఎగ్జాంపుల్ మన ఫ్రెండ్

సిద్ధ మకరధ్వజ : చికిత్సలోను, వాజీకరముగాను, రసాయనముగాను సువర్ణమునకు ప్రత్యేక స్థానము గలదు. తద్వారా సిద్ధమకరధ్వజ గొప్ప వాజీకర (పురుషులకు శక్తినిచ్చు) ఔషధముగా కీర్తిప్రతిష్ఠల నార్జించినది. ఇందు ముత్య భస్మముకూడా కలసియున్నందున ఎముకలకు క్యాల్షియం చేర్చి గట్టిదనము గలిగించును. ఇట్టి ఔషధము యిదికాక మరి వకటి లేదు.

అన్ని తత్వములకు సరిపడు విధముగా పచ్చ కర్పూరము అనుపానముగా చేర్చి సువర్ణముచే కప్పబడిన మాత్రలు. 40 మాత్రలు: 23-00. పోస్టేజి - 2-50.

రెండు సీసాలు ఒకేసారి తెప్పించుకొనువారికి పోస్టేజి ఉచితం.

MAN PHARMA
మాన్ ఫార్మా

బాక్స్ నెం. 353, ఏలూరురోడ్,
చల్లపల్లి బంగళావద్ద, పెట్రోలుబంకు ఎదురుగా,
విజయవాడ - 2.

నీవ్ చూడు..." అమె ధోరణిని తను అనుకున్న గాడిలో పడివేయడానికి కృష్ణ ప్రయత్నించేడు.

"అంటే నీ ఉద్దేశ్యం ?" సంశయిస్తూ అడిగింది ఆమె.

"అపార్థం చేసుకోకు రాధా ! నేననేది మనం ఒక వూరి వాళ్ళము కాదు... అఖరికి ఒక చోటే పని చేస్తున్న వాళ్ళమూ కాదు. అయినా విచిత్రంగా ఈ మహా నగరంలో కలుసుకున్నాము. చూచే వాళ్ళకు మన సన్నిహితత్వం అసహజంగా తోచవచ్చు కదూ !"

"అవును కృష్ణా ! నీ వన్నది నిజమే ! విధి వైచిత్యం...కొందరిని కలుపు తుంటుంది, కొందరిని విడదీస్తుంటుంది. అందుకనే జీవితమనేది ఒక మేలా లాంటిది. ఒక వైపున కలయిక వలని అనందం, యింకొకవైపునవియోగాలవలన దుఃఖం అమె మనసులో లీలగా రాజు మెదిలాడు. తిరిగి అమె మనస్సు అశాంతి పాలయ్యింది. తలనొప్పి వివరీతంగా విజృంభించింది.

"తలనొప్పి భరించలేక పోతున్నా ! రూమ్‌కి వెళ్ళిపోతా ! అమె తటాలున లేచింది.

నేనూ వస్తా పద ఆమెను అనుసరించాడు కృష్ణ.

"నీవు యిప్పుడు వంటరిగా వెళ్ళి ఏం బాధపడతావుకాని అలా హోటల్‌కి వెళ్ళి కస్త కాఫీపుచ్చుకుంటే తలనొప్పి అదే ఎగిరిపోతుంది" కృష్ణ కాఫ్ వైపు దారితీశాడు.

రాధ అతన్ని మౌనంగా అనుసరిస్తూ "యితని స్నేహం ఆ చిరునవ్వు నిండిన మాటలు లేకపోతే తానేమయిపోయేదో !" తనలో తను అనుకుంది.

అతను అన్నట్లుగానే కాఫీ పుచ్చుకోవడంతో తలనొప్పి తగ్గడమే కాకుండా... అతని మాటలతో తిరిగి మనస్సు ఉత్సాహం పుంజుకుంది.

"ఇప్పుడు హాయిగా వుందికదూ రాధా! అయితే ఏం చేద్దాం అలా పబ్లిక్ గార్డెన్స్‌కి వెళ్ళికూర్చుందామా ?"

"నీ యిష్టం!"

ఇద్దరూ గార్డెన్‌లో ఒక ప్రక్కగా స్థలంచూచుకొని కూచున్నారు. గడ్డి తివాచీలా పరుచుకొని వుంది. ఎదురుగా ఒ పూలతీగ అధారాన్ని పట్టుకొని పైకెగబ్రాకి పూలతో కళకళలాడుతున్నది.

"రాధా ? ఆ లతను చూచావా ? నీకేమనిపిస్తుంది."

"అందంగా వుంది."

"అంతేనా ? నాకయితే ఏమనిపిస్తోందో తెలుసా స్త్రీకికూడా ఓ ఆధారమంటూ వుంటేనే అలా లతలా అందంగా ఆమె జీవితం విలసిల్లుతుంది."

అతను యె తటోయే అంశమేదో గ్రహించినదానిలా ఆమె మౌనం వహించింది.

"నా గురించి నీ ఉద్దేశ్యమేమిటి రాధా " ఆమె చుబుకాన్ని సున్నితంగా పైకెత్తి పట్టుకొని అడగటంతో ఆమె కొస్త తడబడింది.

ఆ తడబాటుని కప్పిపుచ్చుకొని "సహృదయత గల మిత్రులు" అంది.

"అంతేనా రాధా ! మన ఈ స్నేహం ఎప్పటికీ నిలవాలంటే, ఈ సంఘం ఆమోదం పొందాలంటే, మనం ఒకటిగా జీవించాలి ! నీకేమయినా అభ్యంతరమా ?"

ఈ ప్రశ్న ఏదో రోజున ఉదయించవచ్చునని ఊహించినా రాధ వెంటనే జవాబు చెప్పలేకపోయింది.

"చెప్పు రాధా ! కులాలు అడ్డువస్తాయని సంశయిస్తున్నావా ?"

"కృష్ణా ! కులమతాలకు నేనే ప్రాధాన్యత యివ్వను. వివాహం అనేది వ్యక్తిగత విషయం. మతానికి ఏటువంటి సంబంధం లేనిది. కేవలం వ్యక్తుల యిష్టాయిష్టాలమీద ఆధారపడివుంటుంది. కాని... నా విషయం వేరు, అయినా నీ కన్నీ తెలుసుకదా !" బాధగా ధ్వనించింది ఆమె కంఠం.

"రాధా ! నీవనేదేమిటో నాకు తెలుసు. రాజా సంగతి కదూ ! గీత అనే అమ్మాయిని ప్రేమిస్తున్నాడని అన్నావు కదూ ? ఏమయ్యింది ?"

"అ అమ్మాయిని త్వరలో పెళ్ళి చేసుకోబోతున్నట్లు ఈ రోజు చెప్పాడు."

"అందుకని బాధ పడుతున్నావా ? రాధా ! ఒకరినొకరు సరిగా అర్థం చేసుకున్న తర్వాతనే నిజమైన ప్రేమ అనేది ఏర్పడుతుంది. అంతేగాని చిన్నప్పటినుండి తెలిసిన వ్యక్తి అయి వుండటం వల్ల ఏర్పడిన సన్నిహితత్వాన్నిబట్టి మీ యిద్దరి మధ్య ప్రేమ ఉదయించిం దనుకోవడం పొరపాటేమో !"

"నీవన్నదానిలో నిజం లేకపోలేదు కృష్ణా ! ఇప్పుడిపుడే నేను జీవితాన్ని వాస్తవదృష్టితో చూడకల్గుతున్నాను. కాని ఎంతవరకు ఈ లోకంపోకడలకు ఎదురొడ్డ కాగలనో చూడాలి" భారంగా పల్కింది రాధ.

"రాధా ! నన్నపార్థం చేసుకోకు. మనం జీవితంలో అనుకున్నవన్నీ అనుకున్నట్లుగా సాగవు. పరిస్థితులతో రాజీ పడక తప్పదు నీ జీవితం సుఖమయం కావాలనే నా కోరిక. నీ సహచరునిగా నన్నే ఎన్నుకోమని నిన్ను నిర్బంధించడం లేదు. నీ మిత్రుడిగా నీ క్షేమం కాంక్షించేవాడిని. ఆ మాత్రం నన్ను అర్థం చేసుకోగలవని ఆశిస్తా"

"కృష్ణా ! మన అభిరుచులు ఒకటేనని మనం ఒకరినొకరం పూర్తిగా అర్థం చేసుకున్నామని మనిద్దరికీ తెలుసుగాని మనం యింకా జాగ్రత్తగా ఈ జీవిత సమస్య గురించి ఆలోచించాలి."

"రాధా ? నీవెటువంటి అనుమానాలు పెట్టుకోకు. నాకు మాత్రం ఎటువంటి సందేహాలు లేవు. మనం యిద్దరం సుఖంగా జీవించగలమనే నమ్మకం నాకుంది. మనం చదువుకున్న వాళ్ళం. బేలగా ఆలోచించడానికి ఆస్కారంలేదు. నీవు బాగా ఆలోచించు ఆ తర్వాతే ఒక నిర్ణయానికి రావచ్చు..."

చీకటి నీడలు వ్యాపిస్తుండగా వారిద్దరూ

(మిగతా 55 వ పేజీలో)



# చేజారిన స్వర్గం

(16 వ పేజీ తరువాయి)

విడిపోయారు. ఆ రాత్రి రాధ కళ్ళు మూతలు పడలేదు, తన జీవితమే ఒక పెద్ద ప్రశ్నలా తోచింది. తన సమస్యలు పరిష్కరించబడేదెట్లా? అటు రాజా, ఇటు కృష్ణ.

రాజా, రాధా చిన్నప్పటినుండి ఒక దగ్గరే పెరిగారు. తనకు జ్ఞానంవచ్చినప్పటినుండిఅతన్ని ఆరాధించింది. అతని ఆజ్ఞను శిరసావహించేది. కాలేజీలో అడుగు పెట్టిన తర్వాత కూడ వారి స్నేహం నిరాఘాటంగా సాగిపోయింది,

వారిద్దరూ ప్రతి అంశంమీద చర్చించుకునే వారు. స్నేహం, ప్రేమ, రాజకీయాలను, సాంఘిక సూత్రాలు- యిటువంటి టాపిక్స్ మీద చర్చలు జరుగుతుండేవి.

"ప్రేమంటే కేవలం పరస్పరాకర్షణ కనుక యిద్దరి అభిప్రాయాలు కలిసి వుండటం ముఖ్యం. ఒకరి కొకరు గౌరవించుకోవాలి. అనేవాడు రాజా!

అటువంటి సమయాలలో ఎంతగానో పుప్పొంగి పోయేది రాధ. మనస్సు తనను రాజా ప్రేమిస్తున్నాడనే నమ్మింది. స్త్రీగా తనకు తానై మనస్సు బయట పెట్టుకోలేక పోయింది.

వాళ్ళ చదువులయిపోవడం ఉద్యోగాల్లో చేరడం జరిగింది.

ఇక త్వరలో తన ఉద్దేశ్యం వెల్లడి చేస్తాడని తనిక జీవితంలో స్థిరపడవచ్చని ఎదురు చూస్తున్న రాధకు రాజా మాటలు అఘాతంలాతోచాయి.

"రాధా! మనమిద్దరం స్నేహితులం. కనుక మన మధ్య రహస్యాలు వుండ కూడదు...నేను మా ఆఫీసరు కూతురు గీతను ప్రేమిస్తున్నాను. మేము......"

రాధాహృదయంలో ములుకులై గుచ్చుకున్నాయి అతని మాటలు. ఏమిటీ తన జీవితం? ఇంత కాలంగా నిర్మించుకున్న ఆశా సౌధాలన్నీ నేల కొరగ వలసిందేనా? దుఃఖం ఉప్పెనలా ముంచుకొచ్చింది.

"రాజా! మరి...నేను..."

ఆశ్చర్యంగా ఆమె వైపు చూచాడు.

ఎంతచక్కగా ఆశ్చర్యం నటిస్తున్నాడు. యింత కాలం సన్నిహితంగా మెలిగిన మనిషి ఎంతలా మారిపోయాడు. డబ్బు వ్యామోహం ఎంతయినా చేయిస్తుంది?

మంచి అవకాశం దొరికిందని నీకు నేనేమి కాకుండా పోతున్నాను కదూ! నయం నిన్ను నమ్మినా విశ్వాసం అరి...లేదు." మనసు లోనే కసిగా అనుకుంది రాధ

అతను పెళ్ళిపోయినతర్వాత ఎంతగానో కుమిలి పోయింది. కాని తాను చదువుకున్న యువతి. ఔలగా విచారించడం అజ్ఞానమనిపించింది. కాలానుసారం జీవితం మలచుకోవడం ఉత్తమము ఏవో 'సెంటిమెంట్సు' పెటుకుని బ్రతుకు దుఃఖభాజనం చేసుకోవడం అవివేకమే కదా!

ఇట్టి పరిస్థితుల్లోనే ఆమెకు కృష్ణతో స్నేహమయ్యింది. మొదట్లో ఆమె ఉదాసీనంగావుండేది. కాని కృష్ణ చలాకీతనం, నవ్వించే తీరువల్ల రాధ కూడా మునుపటిలా ఉత్సాహంగా వుండసాగింది. తన బాధలు మర్చిపోవడ మనేది కేవలం కృష్ణ సన్నిధిలోనేయని ఆమె గ్రహించింది.

తన బాధాపూరిత జీవితమంతా ఎడమర్చి చెప్పేసింది కృష్ణకు, అతని స్నేహం చాలు తన జీవితానికి అనుకొనేది. స్నేహితునిగా అతను తన నెప్పుడూ ఆదరించ గలడని విశ్వసించింది. కాని యింతగా తన్నభిమానించి వివాహం చేసుకోడానికి సిద్ధపడతాడని నిర్ధారణ చేసుకోలేక పోయింది.

వివాహం నూరేళ్ళపంట! విశాల భావాలు గల కృష్ణ సాహచర్యంలో తాను ఆనందంగానే గడప గలదు. ఇక కుల ప్రసక్తి తీసుకొని తాను సంఘానికి భయపడి తన్న బ్రతుకులో నిప్పులు పోసుకో దలచలేదు. ఒంటరిగా జీవించడమనేది స్త్రీకి దుర్లభ మయిన విషయం. ఆధారం కావాలి! కృష్ణ అన్నట్లు స్త్రీ లత వంటిదే కదా!

రాధ ఒక నిశ్చయానికి వచ్చిన తర్వాత ప్రశాంతంగా నిద్రకుపక్రమించింది.

ఉల్లాసంగా కన్పిస్తున్న రాధను చూచిన కృష్ణ ఆమె నిర్ణయమేమిటో గ్రహించి సంతోషించాడు.

ఆ సాయంత్రం కూడా వాళ్ళిద్దరు గార్డెన్స్‌కి వెళ్ళారు. అక్కడ వాళ్ళు రాజా ఒకమ్మాయిని స్కూటర్ వెనుక కూర్చుండబెట్టుకొని వెళ్ళడం చూచారు. ఆ అమ్మాయి చాలా అధునాతనంగా అలంకరించుకొని వుంది. ఆమె గీత అయి వుంటుందనుకుంది రాధ. ఆమె భావాలు చదువుతూ కృష్ణ కూర్చున్నాడు. అతని చేరువలోనే వుంది రాధ.

"రాధా! నాకు ఆస్తిపాస్తులేమీ లేవు... నిన్ను సౌఖ్యాల్లో తేల్చేస్తానని చెప్పలేను కాని... సుఖ సంతోషాలకు మటుకు మనకు లోటువుండదు"

"కృష్ణా! నాకు కావలసింది, నన్ను ప్రేమించే నన్ను ఆదరించే హృదయం- సంపదలకు నేనే నాడూ ప్రాధాన్యత నియ్యలేదు- నాకు కావలసింది నీ చల్లని మనస్సే!"

"అదృష్టవంతుడిని రాధా! ఒక దురదృష్టవంతుడి చేతిలో పడిందని మురిసిపోతున్నా..."

మరీ అంతగా పొగిడేయకండి! మీ కంటె నేనే అదృష్టవంతురాలిని. యింతకాలానికి నా భావాల కనుగుణ్యంగా...నన్ను ఆదరించే అభిమానించి మీరు దొరకడం...నాకెంతో ఆనందంగా వుంది...మీరు తప్ప ఈ ప్రపంచంలో నా కింకెవ్వరూ అక్కర్లేదు కృష్ణా"

"అప్పుడే రాణీగారు, 'అండీ' అంటూ గౌరవించేస్తున్నారే!"

ఆనందంలో అతని గుండెలపై వాలిపోయింది రాధ

చుట్టూవున్న పూలమొక్కలు కిలకిల నవ్వాయి

కృష్ణ పనిమీద బయటకు వెళ్ళాడు. రాధ గదిని అలంకరిస్తుంది ఆమెమనస్సుఆనందంతో పరవళ్ల తొక్కుతూంది స్వర్గంలావుంది వాళ్ళ సంసారం

రాజాకు తన పెళ్ళి సంగతి తెలుసునో లేదో? ఈ మధ్య అతను ఎక్కడా తారస పడలేదు. గీతతో వివాహమయి పోయి వుండవచ్చును. వారిద్దరిని చూడాలనిపించింది. రాజా పట్ల తన మనసులో స్నేహభావమే ఉంది. చిన్ననాటి స్నేహితునిగా అతన్ని గౌరవిస్తుంది. ఒకసారి వారిద్దరిని చూడాలి. రాజా, గీత సంతోషంగా కాలం గడుపుతుండవచ్చు

పెళ్ళి నిశ్చయం కాబోతున్న ఆఖరి క్షణాల్లో గీత అహంభావం రాజాకు అర్థమయ్యింది. తండ్రి పలుకుబడి ముందు రాజా విలువ అతిసూక్ష్మమైనట్లు ప్రవర్తించసాగింది గీత ఆమె అహంకార పూరితమైన నిర్లక్ష్యం చూచినపుడు చటుక్కున అతనికి రాధ జ్ఞాపకం వచ్చేది. "ఎంత నిరాడంబరంగా వుండేది ఆమె! ఈ పైపై మెరుగులుచూచి ఆమె విలువను గుర్తించలేకపోయాను. ఎంతగా బాధపెట్టేను రాధను. వద్దు, వద్దు! నాకీ డబ్బు, హోదాలువద్దు. మనస్ఫూర్తిగా ప్రేమించే వ్యక్తి కావాలి...రాధా! నన్ను క్షమించు!" పశ్చాత్తాపంతో బయలుదేరాడు రాజా.

అతని అడుగులు రాధ యింటివైపు సాగాయి! అతని మనస్సుకెంతో హాయిగా వుంది!

పాపం! రాధ యింత కాలం ఒంటరిగా జీవించింది. నా అనేవాళ్ళు లేకుండా! తానామెను నిర్లక్ష్యం చేసాడు. దనదాహం తన హృదయాన్ని నొక్కిపెట్టేసింది. కాని చంచల మనస్కుడైన తాను ఈ నాడు ఒక నిర్ణయానికి రాగలిగాడు. తాను రాధను యిక ఒక్క క్షణం కూడా వదలలేడు. అవివేకంతో స్వర్గాన్ని కాల విడుచుకోబోయిన మూర్ఖుడు తాను.

రాధ యింటిముందు ఆగాయి అతని కాళ్ళు. తలుపు తెరిచే వుంది.

ఆనందంగా లోనికి అడుగుపెట్టాడు రాజా!

"రాధా!" అని పిలవబోయాడు ఆనందంతో అంతే అతని నోరు ఠక్కున మూతపడింది.

ఎదురుగా టేబుల్ మీద ఫ్రేమ్ చేయబడ్డ ఫొటో! ఆ ఫొటోలోని రాధ, కృష్ణలు పూర్ణ దరహాసంతో నవ్వుతూ చూచారు అతనివైపు...

★

[16 వ పేజీ తరువాయి]

విరమణ ఒప్పందంలోని సైనిక పర్యవేక్షణ నిబంధనలను వ్యతిరేకించుకున్నాడనీ, నిక్సన్ దూత హైగ్, రాయబారి బంకర్ సలహాలను పాటించడంలేదనీ కూడ తెలుస్తూంది. జాతీయ విముక్తి ఐక్యసంఘటన తాత్కాలిక విప్లవ ప్రభుత్వాన్ని గుర్తించే ఏ రాజీని తాము అమోదించబోమని సైగాన్ ప్రభుత్వం మరో ప్రకటనకూడ చేసింది. అందుచేత పరస్పర విరుద్ధమైన వార్తలలో గందరగోళంలో ఏదినిజమో ఏది అబద్ధమో బోధపడటంలేదు భవిష్యత్తులో గాని వాస్తవం బయటపడదు. అంతవరకూ ప్రపంచమంతా ఆతురతగా ఎదురు చూస్తుంటారు.

17-1-73